ఫలించిన డిహెచ్‌పీఎస్ పోరాటం

ఈదుపురం ఘటనలో అట్రాసిటీ కేసు నమోదు

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : తమ భూములకు సంబంధించి నకిలీ పత్రాలు సృష్టించుకుని ఆ పరిసరాల్లో ఉండే కంచె, రేకుల షెడ్డు, ఫలసాయం కోసం వేసిన చెట్లను ప్రొక్లైనర్‌తో దౌర్జన్యంగా తొలగించి కుల దూషణలతో దాడికి పాల్పడిన వారి పై చర్యలు తీసుకోవాలంటూ దళితులు చేసిన పోరాటం ఫలించింది. స్థానిక అధికారులతో పాటు జిల్లా స్థాయి అధికారులను దళిత హక్కుల పోరాట సమితి సహాయంతో బాధితులు సంప్రదించడంతో ఎట్టకేలకు కేసు నమోదు జరిగింది. ప్రస్తుతం విశాఖపట్టణంలో నివాసం ఉంటున్న కొఠారికి చెందిన బాధితురాలు దోస్త ఏస్తరు ఫిర్యాదుతో అధికార యంత్రాంగం పరిశీలన జరిపి చర్యలకు ఉపక్రమించింది. కొఠారి గ్రామానికి చెందిన బాధితురాలి తండ్రి బందారి జేమ్స్ ఏ.పాపయ్యకు 1986లో "డి" పట్టా ద్వారా ఈదుపురం రెవెన్యూ గ్రామం సర్వే నెంబరు 339/2పి లో 0.30 సెంట్ల భూమిని మంజూరు చేసారు. సదరు భూమి రోడ్డు ప్రక్కనే ఉండటంతో ఆక్రమణ ప్రయత్నాలు ప్రారంభమవ్వడంతో ఈదుపురంకు చెందిన (1)నీలగిరి రామకృష్ణ, (2) బచ్చు చెల్లయ్య (3) అంబటి శ్యాంసుందర రావు (4) బోర హేమ రెడ్డి (5) బచ్చు అప్పారావు (6) వాసుదేవరావు (7) తరుణ్ బెహరాలు కుల దూషణ చేసి బెదిరించినట్లు బాధితురాలు ఫిర్యాదు సమర్పించింది. గ్రామాన్ని సందర్శించి సేకరించిన ఆధారాలతో గురువారం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుతో పాటు ఐ.పి.సి. సెక్షన్స్ 447,427,506 క్రింద కేసు నమోదు చేసినట్లు గ్రామీణ పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ రామక్రిష్ణ మీడియాకు తెలిపారు. కాగా దళితుల ఆస్తులు ధ్వంసం చేసినందుకు పది లక్షల రూపాయల పరిహారాన్ని ఇప్పించాలని, ఆక్రమణదారులకు తగిన శిక్షపడేలా చూడాలని బాధిత కుటుంబానికి అండగా నిలిచిన దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి యడ్ల గోపి, జిల్లా అధ్యక్షులు పాల పోలారావు, సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక జిల్లా అధ్యక్షులు అనపాన షణ్ముఖ రావు, బాధితురాలి దొంప ఎరవయ్య, ఇచ్ఛాపురం నియోజక ఇంచార్జి మద్ది పాల్, బాబు రథో, పాల్ పుండి, మద్ది రాజు, సంతోష్ కుమార్ రథో, సి. హెచ్.శ్యామ్ తదితరులు డిమాండ్ చేసారు.

వైద్యుడు సేవలు ఇంటి వద్దకే

- ఒక గ్రామంలో వైద్యుడు నెలరోజుల్లో రెండు పర్యాయాల సందర్శిస్తారు
- 14 రకాల టెస్టులు 105 రకాల మందులు
- రాష్ట్రవ్యాప్తంగా 'ఫ్యామిలీ డాక్టర్' ప్రారంభం
- ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర-ఆమదాలవలస : ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా గడప వద్దకే వైద్య సేవలు అందించనున్నామని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. నియోజకవర్గ కార్యక్రమాన్ని ఆమదాలవలస మండలం కలుగుల వలస గ్రామంలో గురువారం స్పీకర్ తమ్మినేని సీతారాం చేతులమీదుగా లాంఛనంగా ప్రారంభించారు. ముఖ్యమంత్రి జగన్ పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలంలో ఈకార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పీకర్ తమ్మినేని మాట్లాడుతూ ఒక నెలలో ఓ గ్రామ పరిధిలో రెండు పర్యాయాలు సందర్శించి ప్రతి గడపకు వైద్యసేవలు అందిస్తారన్నారు. వైయస్సార్ హెల్త్ క్లినిక్‌లో 14 రకాల టెస్టులు మరియు 105 రకాల మందులు అందుబాటులో ఉంటాయన్నారు. ఈకార్యక్రమం కోసం ఈ నాలుగేళ్లలో 49 వేల వైద్య సిబ్బందిని నియ మించారన్నారు. గ్రామాలలో నివసిస్తున్న ప్రజల ఆరోగ్యంపట్ల ప్రభుత్వం బాధ్యత తీసుకుందని ఆయన అన్నారు. గత సంవత్సరం అక్టోబర్ 21 నుండి రాష్ట్ర వ్యాప్తంగా ట్రైల్‌రన్ చేశారని అది విజయవంతమైనదని ఆయన అన్నారు. కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ మాట్లాడుతూ కరోనా కాలం నుండి మనం చాలా పాఠాలు నేర్చుకున్నామని, దాని పర్యవసనమే ఈరోజు ప్రతి 2000 జనాభాకు ఒక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసి, వైద్య సిబ్బందిని నియమించి ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డియం & హెచ్ఓ బొడ్డేపల్లి మీనాక్షి, డాక్టర్ మెట్ట స్రవంతి రాష్ట్ర యువ జన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్, ఎంపీపీ తమ్మినేని శ్రీరామ్ మూర్తి, జడ్పిటిసి బెండి గోవిందరావు, పి.ఎ.సి.ఎస్. అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివా సరావు, వైస్ ఎంపీపీ మానుకొండ వెంకటరమణ, స్థానిక నాయకులు డిసిసిబి డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు, మండల సచివాలయాల కోఆర్డి నేటర్ నిరంజన్ బాబు తదితర వైయస్సార్ పార్టీ సర్పంచులు ఎంపీటీసీ నాయకులు కార్యకర్తలు అధికారులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఈనెల 7 నుండి వైసీపీ పథకాలపై ప్రచారం

విశాలాంధ్ర-సరుబుజ్జిలి : మండల ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఉదయం 11 గంటలకు ఎంపీపీ ప్రతినిధి కేవిజి సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ముందుగా నూతనంగా ఎన్నికైన మండల సచివాలయాల కోఆర్డినేటర్ అత్తులూరి రవికుమార్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సత్య నారాయణ మాట్లాడుతూ ఈనెల 7వ తేది నుంచి 20వ తేదీ వరకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాలమేరకు వైసీపీ పార్టీ కన్వీనర్లు, గృహసారథుల సహాయంతో వారివారి గ్రామాల పరిధిలో ఉన్నటువంటి సమస్యలు తెలుసుకోవాలని, అలాగే ప్రభుత్వం ప్రజల కోసం తీసుకున్నటువంటి నిర్ణయాలు, వాటి వల్ల లభించినటువంటి ఫలితాలు ప్రజలకు తెలియజేయాలని అన్నారు. ప్రజలకు జగనన్న అధికారంలోకి వచ్చాక పార్టీలకు అతీతంగా అందిస్తున్న పథకాలు వివరిస్తే సరిపోతుందన్నారు. గత ప్రభుత్వాలకు ప్రస్తుత ప్రభుత్వాలకు ఉన్నటువంటి వ్యత్యాసం తెలియజేస్తే వారికి 'జగనన్నే మా భవిష్యత్తు' అనే విషయం అర్థమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు సురపు నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు భీమవరం మల్లేష్, సచివాలయాల కోఆర్డినేటర్ అత్తులూరి రవికాంత్, సరుబుజ్జిలి సర్పంచ్ బొడ్డేపల్లి శాంతమ్మ, వైసీపీ నాయకులు బద్దిన రామారావు, బెండి అప్పల నాయుడు, లావెట్ విశ్వేశ్వరరావు, సురవరపు సింహాచలం, నాగేశ్వర రావు తిర్లంగి, కృష్ణ వెలమల, సిరిపల్లి శ్రీను, కొరపాపు గోవింద, సూర్య ప్రకాష్, రుంకాన అప్పలనాయుడు, సురవరపు తిరుపతి, సున్నపురెడ్డి తవిటినాయుడు, మునకాల గోవింద రావు, సిపాన ఆదినారాయణ, ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

చలివేంద్రాలు ఏర్పాటు చేసిన 'సిరిపురం'

విశాలాంధ్ర-కొత్తూరు : ప్రముఖ విద్యావేత్త, రానున్న ఎన్నికల్లో పాతపట్నం నియోజకవర్గం నుండి ఏదైనా పార్టీ లేదా ఇండిపెండెంట్‌గా పోటీ చెయ్యాలనే కృతనిశ్చయంతో ముందుకు సాగుతున్న సిరిపురం తేజేస్వరరావు గురువారం కొత్తూరు ఆర్టీసీ కాంప్లెక్స్‌లో చలివేంద్రాన్ని ప్రారంబించారు. పాతపట్నం నియోజకవర్గ పరిధిలోని పాతపట్నం, మెలియపుట్టి, ఎల్.ఎన్. పేట, హిరమండలం, కొత్తూరు కేంద్రల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేసినట్లు సిరిపురం తెలిపారు. వారంరోజుల్లో 5 రోజులు శుద్ధమైన తాగునీరు, మిగతా రెండు రోజులు మజ్జిగ, వాటర్ దాహార్తులకు చలివేంద్రాల ద్వారా అందివ్వడం జరుగుతుందని సిరిపురం తెలిపారు.

ఇళ్ళు కూల్చిన వ్యక్తులను అరెస్ట్ చేయాలి

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మండలం దండు గోపాలపురం గ్రామానికి చెందిన దళితులపై దాడికి పాల్పడిన అగ్రవర్ణస్తులు ఆరంగి వసంతరావు, విష్ణు, అరుణ్ కుమార్, బాలకు ప్రసాద్, బాలక నారాయణరావు, రాములపై, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, తక్షణమే వారిని అరెస్ట్ చేయాలని, బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని, సమతా సైనిక్ దళ్ శ్రీకాకుళం జిల్లా సమన్వయకర్త చల్ల రామారావు, ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగ పోరాట సమితి జిల్లా అధ్యక్షులు తలసముద్రం సూర్యం అన్నారు. బుధవారం బాధిత ఎస్సి, బీసీ కుటుంబాలను వారు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ దాడిని ఖండిస్తున్నామని అన్నారు., ఇల్లు నిర్మాణానికి వేసిన సిమెంట్, ఇసుక, ఐరన్ సామగ్రిని ధ్వంసం చేసారని, కూలి నాలి చేస్తూ ప్రభుత్వం మంజూరు చేసిన జగనన్న కాలనీ ఇల్లును నిర్మిస్తుంటే, ధ్వంసం చేసారని సర్వం కోల్పోయిన బాధితులు వారిముందు వాపోయారు. బసవల తులసి, గుజ్జు మహాలక్ష్మి, గుజ్జు ఆరుద్ర, తులసమ్మ, నౌపోడ తవిటమ్మ, కోత అమ్మోజి, గుణప సునీతలు సర్వం కోల్పోయారని, వారిని ఆదుకోవాలని, అలాగే వారికి న్యాయం చేయాలని వారు అధికారులను కోరారు.

ఉపాధి హామీ పథకం పనులు ప్రారంభం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం మేఘవరం పంచాయతీ మేఘవరం సూరాడవానిపేట గ్రామాలకు చెందిన వేతన దారులకు సంబంధించిన ఉపాధి హామీ పథకం పనులను మేఘవరం పంచాయతీ సర్పంచ్ పరపతి సునీత శ్రీనివాసరెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మేఘవరం పంచాయతీ మాజీ సర్పంచ్ వంక సోమేశ్వరరావు, సిరిగిడి రాము, సూరాడ జోగారావు, తిప్పాన శంకర్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీదేవి, కంబాల వెంకటస్వామి, మెట్‌లు, వేతనదారులు, ఉన్నారు.

విలేజ్ హెల్త్ క్లినిక్ ప్రారంభం

విశాలాంధ్ర-సోంపేట : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన డాక్టర్ వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లీనిక్‌ను సోంపేటలో ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు, జెడ్పీటీసి తడక యశోద గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఇంటింటికి వైద్యులు, సిబ్బంది చేరుకుని ప్రాథమిక దశలోనే సమస్యను గుర్తించి వారికి చికిత్స అందించే అద్భుతమైన కాన్సెప్ట్‌ను రాష్ట్ర ప్రభుత్వం తీసుకు రావడం గొప్ప విషయమని అన్నారు. ఇటువంటి అద్భుతమైన కార్యక్రమం ప్రజలకు ఎంతో ప్రయోజనకరమన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ నగిరి ప్రభావతి, ఉపసర్పంచ్ మల్లా వెంకటరమణ, మండల వైసీపీ కన్వీనర్ తడక జోగారావు, కొర్లాం వైద్యాధికారి వందిత, హెల్త్ ఎడ్యుకేటర్ శివ, 104 సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

బెట్టింగులను అరికట్టాలి

ఏఐవైఎఫ్ నాయకులు యుగంధర్, శ్రీనివాసరావు

విశాలాంధ్ర-నరసన్నపేట : జిల్లాలో జరుగుతున్న ఆన్లైన్ బెట్టింగులు అరికట్టాలని అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర సహాయ కార్యదర్శి మోజ్జాడ యుగంధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాసరావులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ జిల్లాలో ఐపీఎల్ మొదలైన నుంచి విచ్చలవిడిగా ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ బెట్టింగులు జిల్లా కేంద్రంతో పాటు అన్ని నియోజకవర్గాల్లో ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత బెట్టింగులకు కొంతమంది వ్యక్తులు అలవాటు చేసి వారిని వ్యసనపరులుగా మారుస్తున్నారు అన్నారు. పట్టణ ప్రాంతాలలో కాలేజీలలో ఉన్న యువతను టార్గెట్ చేస్తూ ఆన్లైన్ బెట్టింగ్ వైపు నడిపించడానికి ప్రోత్సహిస్తున్నారని ఈ విషయంపై పోలీసు ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటామన్నప్పటికీ జిల్లాలో ఇంతవరకు దీనిపై ఎటువంటి చర్యలు కూడా తీసుకోకపోవడం బాధాకరం అన్నారు. తక్షణమే జిల్లా ఎస్పీ స్పందించి జిల్లాలో జరుగుతున్న బెట్టింగ్ కార్యకలాపాలను అరికట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట ఏఐవైఎఫ్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు రాము, సాంబశివరాజు, జలుమూరు ఏఐవైఎఫ్ నాయకులు శ్యామ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ జిల్లాను పైలెట్ ప్రాజెక్టు జాబితా నుంచి తొలగించాలి

స్టేజ్ -2ని కొనసాగించాలని స్టేట్ సివిల్ సప్లై హమాలీ వర్కర్స్ యూనియన్ విజ్ఞప్తి

విశాలాంధ్ర-శ్రీకాకుళం : రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ 38 సంవత్సరాలు తరువాత, తాలూక, మండల గొడౌన్‌లను తొలగించి స్టేజ్- 1 నుంచి సరాసరి డీలర్లకు చేరవేయడానికి ప్రయత్నిస్తుందని, ఈ విధానం వలన 38 సంవత్సరాలుగా గొడౌన్‌లను నమ్ముకొని భార్య పిల్లలను పోషించుకుంటున్న హమాలీలకు తీరని అన్యాయం జరుగుతుందని, ఉపాధి కోల్పోయి రోడ్డున పడాల్సి వస్తుందని కావున స్టేట్-2 రద్దుచేసే ఆలోచన విరమించాలని, యథాతథ పద్ధతి కొనసాగించాలని జిల్లా యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కెంబూరు శ్రీమన్నారాయణ, చిక్కాల గోవిందరావులు ప్రభుత్వ సివిల్ సప్లై కార్పొరేషన్‌కు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర సివిల్ సప్లై హమాలీలు యూనియన్ పిలుపు మేరకు కలెక్టర్, జెసి కార్యాలయాల వద్ద ధర్నా చేస్తూ శ్రీకాకుళం, కాకినాడు జిల్లాలను పైలెట్ ప్రాజెక్టులుగా నిర్ణయాలు తీసుకొని రకరకాల విధానాల ఆలోచనలు చేస్తూ ప్రధానంగా హమాలీలకు తీరని అన్యాయం కార్పొరేషన్ చేస్తుందని, పని భద్రత కల్పించాల్సి ప్రభుత్వం హమాలీలకు పనిలేకుండా చేయడం సరికాదని వారు వివరించారు. తప్పసరి పరిస్థితుల్లో స్టేజ్-2 రద్దు చేస్తే నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించి తగిన పనికల్పించి ఉపాధి నిలబెట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యారావు, కల్‌నాయక్, బాలయ్య, రాము, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్‌కు పదవీ విరమణ సత్కారం

విశాలాంధ్ర-కొత్తూరు : మండలం గునభద్ర గ్రామ అంగన్‌వాడి కార్యకర్తగా సుమారు 25ఏళ్లుగా సేవలందించి ఉద్యోగ విరమణ చేసిన టి.ఇందుమతిని గురువారం ఎమ్మెల్యే రెడ్డి శాంతి సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కల్లేపల్లి వాని మాట్లాడుతూ గ్రామంలోని పిల్లలకు, గర్భిణిలకు, బాలింతలకు అంగన్‌వాడి కార్యకర్తగా ఇందుమతి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో విమలారాని. వైసీపీ నాయుకులు వైకుంటారావు పలువురు పాల్గొన్నారు.

రోగులకు వరం... ఇంటింటి వైద్యం : మంత్రి సీదిరి

విశాలాంధ్ర-పలాస: రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న ఇంటింటి వైద్యం రోగులకు వరం వంటిదని, దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మత్స్య, పశు సంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. గురువారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించిన ప్యామిలి ఫిజిషియన్ కన్సెప్ట్ పథకంలో భాగంగా ప్రగతి భవన్ ఆవరణలో 14400 వాహనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 104 సేవలే పేరు మార్చి కొత్త పథకంను వైసీపీ ప్రవేశ పెట్టిందని మాజీ మంత్రి కళా వెంకటరావు మాట్లాడడం విడ్డూరంగా ఉందని, ఆయనకు ఈ పథకంపై అవగాహన లేదని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ నాయకులకు అవగాహన కల్పించేందుకు సిద్ధంగా ఉన్నానని సవాల్ విసిరారు. వైద్య ఆరోగ్య రంగంగా విప్లవాత్మక మార్పులు తీసుకు రావడానికి ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి కృషి చేస్తున్నారని, ఇంటింటికి వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ పథకంను ప్రవేశ పెట్టారని అన్నారు. పేదలకు మంచి జరగాలనే సంకల్పంతో ఎన్ని అవంతరాలు ఎదురైనా ఆయన అనుకున్నది సాధించి తీరుతారని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంపిపిలు ఉంగ ప్రవీణ, డొక్కరి దానయ్య, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉంగ సాయిక్రిష్ణ, పలాస పట్టణ అధ్యక్షులు సనపల సింహాచలం, వైద్యులు సునీల్‌కుమార్, ప్రశాంతి, దివ్య, రవికుమార్ దొర, సంపతిరావు, ప్రత్యూష, క్రిష్ణ, జె.సాయిలు పాల్గొన్నారు.

ఫీవర్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించండి

జిల్లా వైద్యశాఖ అధికారి బొడ్డుపల్లి మీనాక్షి

విశాలాంధ్ర-శ్రీకాకుళం: ఫీవర్ కేసుల పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ బొడ్డుపల్లి మీనాక్షి తెలిపారు. గురువారం స్థానిక జిల్లా వైద్యశాఖ అధికారి వారి కార్యాలయంలో ప్రైవేట్ హాస్పిటల్స్ మేనేజ్మెంట్స్ తో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రైవేట్ హాస్పిటల్ కి వచ్చే కేసులు డెంగ్యూ మలేరియా, టైఫాయిడ్ చికెన్ గునియా, వంటి వ్యాధులను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. ఒక విలేజ్ నుంచి ఎన్నికలు వస్తున్నాయో గుర్తించాలన్నారు. ప్రతి నెల 28 తేదీలోగా ఆయా ఆస్పత్రిలో నమోదు చేయబడిన వివరాలు ప్రభుత్వ వైద్యశాఖ వెబ్సైట్లో అప్లోడ్ చేయాలన్నారు. ఫీవర్ కేసుల నమోదు విషయంలో ఎవరైనా అశ్రద్ధ చూపితే ఆయా ఆస్పత్రి యాజమాన్యంపై తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

అడిషనల్ డీఎంఅండిహెచ్ఓ డాక్టర్ అనురాధ మాట్లాడుతూ పి.సి.పి.ఎన్.డి.టి యాక్ట్ ఫారం ఎఫ్ ను జిల్లా వైద్య శాఖ అధికారి కార్యాలయం కి 25 తేదీలోగా తప్పనిసరిగా పంపించాలన్నారు. అదేవిధంగా రానున్న రోజుల్లో మలేరియా, టైఫాయిడ్ వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులకు సూచించారు ఐటి మేనేజర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలోని ప్రైవేట్ హాస్పిటల్ నుంచి వివరాలు తమకు రావడంలేదన్నారు. ఫీవర్ కేసు నమోదు సంబంధించి పి ఫారం ఐ. ఫారంలో నమోదు చేయాలన్నారు. (ఏపీఎస్ఆర్‌కెడీఎస్‌యు, ఎట్‌యాహు.కాం.ఇన్) వెబ్సైట్లో నమోదు చేయాలన్నారు. ఎవరికైనా సందేశాలు ఉంటే 8639074149, 9491764543 అనే నెంబర్ లకు సంప్రదించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ గుర్బి రోలోట్ మేనేజర్ రవికిరణ్ వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్రనాయక్, డా. అమ్మన్ నాయుడు, డా. మందుల మోహన్ రావు, డా. తిరుపతిరావు, డి.ఐ.ఓ డా.ఆర్ వి కుమార్, డా. జె కృష్ణమోహన, డాక్టర్ చింతాడ కృష్ణమోహన్, జిల్లా మాస్ మీడియా అధికారి పైడి వెంకటరమణ, డి.ఎం.ఓ సత్యనారాయణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

అన్నసంతర్పణకు రూ.15వేలు ఎంజీఆర్ ఆర్థిక సాయం

విశాలాంధ్ర-పాతపట్నం: మండలం పెద్దలోగిడి గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు గ్రామానికి విచ్చేసిన పాతపట్నం నియోజవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ సామాజిక వేత్త మామిడి గోవిందరావు హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యులకు రూ.15 వేలు తన వంతు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులకు ఎవరికైనా ఎటువంటి సహాయం కావాలన్నా తనను సంప్రదిస్తే తప్పకుండా సహాయం ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాడవలస సూర్యనారాయణ, కొండల భాస్కరరావు, బొర భగవాన్ దాస్, దువ్వారి ఈశ్వరరావు, ఈసై తవిటయ్య, దువ్వారి అప్పారావు, ధర్మాన గజపతి, తామర మాజీ సర్పంచ్ సిరిపురం బాబురావు, యలకల వాసుదేవరావు, బోను వెంకటరమణ, పద్దాన డిల్లేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో యువత రాణించాలి : ఎస్పీ రాధిక

విశాలాంధ్ర-మందస : క్రీడల్లో యువత రాణించాలని జిల్లా ఎస్.పి జి.ఆర్ రాధిక అన్నారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఎస్.పి కప్ 2023 క్రీడా ముగింపు పోటీల కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహాజమని, వాటిని స్పూర్తిగా తీసుకోవాలని అన్నారు. క్రీడల వలన స్నేహభావం పెరుగుతుందని, ఆరోగ్యం కూడా సహకరిస్తుందని క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఉద్బోధించారు. అనంతరం క్రీడా పోటీల్లో గెలుపొందిన వాలీబాల్ విన్నర్ (హరిపురం), రన్నర్ (మందస సాయిబుల కాలని), అలాగే క్రికెట్ విన్నర్ (మందస), రన్నర్స్ రంగనాథపురం జట్లకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం స్పందన, సాహితీ, సాంస్కృతిక వేదిక సభ్యులు ఎస్.పి రాధికను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్.పి విఠలేశ్వరరావు, డిఎస్పి శివరామరెడ్డి, సి.ఐ శంకరరావు, శ్రీనివాసరావు, ఎస్.ఐ వై.రవికుమార్, సర్పంచ్ సి.హెచ్.యల్లమ్మ లక్ష్మణరావు, వ్యాయామ ఉపాధ్యాయులు రవికుమార్ మహంతి, కార్తికేశ్వరరావులు పాల్గొన్నారు.

హిందూమత సాంప్రదాయాలు పాటించడం జగన్‌కు ఇష్టంలేదు

- ఒంటిమిట్ట వెళ్ళకపోవడం హిందువుల మనోభావాలు దెబ్బతీయడమే
- హిందూమత విశ్వాసాలను అపహాస్యం చేయడమే
- ఆంధ్రప్రదేశ్ సాధుపరిషత్ అధ్యక్షులు శ్రీనివాసానంద

విశాలాంధ్ర-పొందూరు : హిందూమత సాంప్రదాయాలను పాటించడం, గౌరవించడం హిందూమత దేవాలయాలకు వెళ్ళడం క్రైస్తవమతభావాలు కలిగిన ముఖ్యమంత్రి జగన్మో హనరెడ్డికి, ఆయన కుటుంబానికి ఏమాత్రం ఇష్టం ఉండదని జరుగుతున్న పరిణామాలు ఈ విషయాలను స్పష్టం చేస్తుందని ఆంధ్రప్రదేశ్ సాధుపరిషత్ అధ్యక్షులు, ఆనందాశ్రమ పీఠాదిపతి స్వామి శ్రీనివాసానంద అన్నారు. కృష్ణాపురం ఆనందాశ్రమం నుంచి గురువా రం పత్రికాప్రకటన విడుదల చేస్తారు. హిందువులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే 'ఒంటి మిట్ట రాములని ఆలయంలో కళ్యానానికి పట్టువస్త్రాలు, ముత్యాలు, తలంబ్రాలు సమర్పించాల్సి ఉన్నప్పటికీ కాలు బెనికిందని వైద్యులు విశ్రాంతి తీసుకోమన్నారనే నెపంతో వెళ్ళకుండా ఆగిపోయారని అన్నారు. వాస్తవానికి హిందూమత కార్యక్రమానికి హాజరు కావడం ఇష్టంలేకే వెళ్ళలేదని ఆరోపించారు. ఒక్కరోజులోనే చిలకలూరిపేట పార్టీ నాయకుల కార్యక్రమానికి ఎలా హాజరయ్యారని ఒక్కరోజులోనే కాలు బెనుకు తగ్గిపోయిందా అని ప్రశ్నించారు. సీతారాములకు కళ్యాణానికి గాని, తిరుమలలోని కలియుగ దైవం వైకుంఠవాసునుకి జరిగే బ్రహ్మోత్సవాలకు గాని సతీమణితో కలిసి ఈనాలుగేళ్లలో ఒక్కసా రైనా పట్టువస్త్రా లు సమర్పిం చారా అని ప్రశ్నించారు. ఈ చర్యలు రాములవారిని అవమానించడమేనని, హిందూ విశ్వాసాలను అపహాస్యం చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేసారు.

శ్రీ జగధాత్రి కోపరేటివ్ ప్రొడక్టివ్ ఆస్తులు... సొసైటీవే

విశాలాంధ్ర-టెక్కలి : టెక్కలి సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ రాహులు కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ జగధాత్రి డిష్ ప్లేసుడు గోల్డ్ స్మిత్ ఆర్.సి.సి సన్ వైప్స్ కోపరేటివ్ ప్రొడక్టివ్ సొసైటీ ఆస్తులపై గురువారం సమావేశం నిర్వహించారు. టెక్కలి టౌన్ లో డిగ్రీ కళాశాల ప్రక్కన 1966 లో టెక్కలి చుట్టు పక్కల గల 38 మంది బంగారు పనివారు ఓ సొసైటీ ను ఏర్పాటు చేసుకుని,కొంత స్థలాన్ని కొనుగోలు చేసుకొని బ్యాంకు సహాయం పొంది, సంస్థ ను ప్రారంభించుకున్నారని కొన్నాల్లు తరువాత సంస్థ మూతబడింది అని ఆ సంస్థలోని సభ్యులు కొంతమంది ప్రలోభాలకు గురి అయి సంస్థ ఆస్తులు దురాక్రమణకు గురికావడంతో మరికొందరు ఫిర్యాదు చేయడంతో ప్రభుత్వ జోక్యం చేసుకుని సంస్థ ఆస్తులు, అప్పులు లావాదేవీలు చూడమని ఓ లిక్విడేటరును నియమించారని ఈ క్రమంలోనే కొంతమంది యువకులు సొసైటీని బ్రతికించి నడిపించాలని ముందుకు వచ్చారని 2007 లో మరో సొసైటీని రిజిస్ట్రేషన్ చేస్తూ, ఆక్రమణదారులను అడ్డుకొనే క్రమంలోనే ఈ కమిటీవారు కూడా విశాఖపట్నం వారికి 2014లో అమ్మేసారని విశాఖపట్నంవారు అందులో కొంత భాగం టెక్కలి నివాసికి అమ్మేసారని చట్టాలను, పద్దతులను లెక్కచేయకుండా సబ్ రిజిస్ట్రార్‌లు రిజిస్ట్రేషన్‌లు చేసారని, మొదటి నుండి వ్యతిరేకించే పాత సొసైటీ సభ్యులు వారసులు కొంతమంది, కొత్త సొసైటీ ద్వారా తప్పుడు పత్రాలతో అమ్మేసినవారు కలిసి మరల ఇదే ఆస్తిని నందిగాం మండలంకు చెందిన మరో వ్యక్తికి అమ్మడంతో రచ్చ జరిగిందని టెక్కలి సబ్ కలెక్టర్ జోక్యంతో అధికారులు, గోల్డ్ స్మిత్ సొసైటీ కార్మిక కుటుంబాలు, కొనుగోలుదారులతో సమావేశం నిర్వహించి విచారణ జరిపారు. అసలు లిక్విడేటరు యంక్వయిరీ పూర్తయి ప్రభుత్వానికి నివేదిక రాకుండా గ్రూపులుగా మీరు మీ ఇష్టానుసారం కొనుగోలు అమ్మకాలు చేయడం చట్టవిరుద్ధమని తేల్చారు. అయితే పాత సభ్యులు కుటుంబ వారసులు తిరిగి సొసైటీ ఉమ్మడిగా నడిపించుకొనేందుకు అవకాశం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, సొసైటీ, ఇండస్ట్రియల్ అధికారులు పాల్గొన్నారు.పాతకొనుగోలుదారుల తరుపున యస్. ధనుంజయ రావు,ఈ మధ్య కొనుగోలు దారుడు బలగ ప్రకాశ్ రావు,ఈతనుకు మద్దతుగా లక్కోజి దుర్గా ప్రసాద్, విఠల్,అమ్మాజీ, మల్లేశ్వరరావు గ్రూపు, వ్యతిరేకించే వారు కేశవరావు, శంకర్ రావు,కవి, శ్రీను,తారక, గజేంద్ర, తదితరులు మరియు సిఐటీయు నాయకులు నంబూరు షణ్ముఖరావు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని బాధితులకు రెడ్‌క్రాస్ వితరణ

విశాలాంధ్ర-లావేరు : మండలం వెంకటాపురం గ్రామంలో బుధవారం జరిగిన అగ్ని ప్రమాదంలో ఆరు పురిండ్లు దగ్ధమై నిరాశ్రయులైన కుటుంబాలను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శ్రీకాకుళం జిల్లా శాఖ చైర్మన్ పి జగన్ మోహన్ రావు, కార్యదర్శి బి మల్లేశ్వరరావు ఆయా కుటుంబాలను పరామర్శించారు. వారి చేతుల మీదుగా రెడ్‌క్రాస్ సహాయ సామగ్రి అందించారు. ఈ కిట్లో వంట సామాగ్రి, హైజిన్ కిట్టు, చీర, పంచె, తువ్వాలు, దుప్పటి, టార్పలిన్ తదితర సామాగ్రి ఉంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండలు తీవ్రమవుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని, తద్వారా ప్రాణ, ఆస్తి నష్టాలు కలుగుతాయని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో రెడ్ క్రాస్ సభ్యులు ఎం.కళ్యాణ్ చక్రవర్తి, పి.శ్రీకాంత్, సిబ్బంది కె.సత్యనారాయణ బి. శ్రీధర్ జి.పవన్ కుమార్, రెడ్ క్రాస్ వాలంటీర్ అప్పలరాజు, వి.ఆర్.ఓ రాంబాబు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షా కేంద్రాలను పరిశీలన

విశాలాంధ్ర-కాశీబుగ్గ : పలాస కాశీబుగ్గ జంట పట్టణాల్లో కాశీబుగ్గ, పలాస, చినబాడాం, ఎస్ఎఫ్ఎస్ పాఠశాలల్లో నిర్వహిస్తున్న పదో తరగతి పరీక్షా కేంద్రాలను గురువారం పదో తరగతి పరీక్షా కేంద్రాల రాష్ట్ర పరిశీలకులు విజయభాస్కరరెడ్డి పరిశీలించారు. ప్రతి కేంద్రంలో పరీక్షా రెండు గదులను పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలను పరిశీలించారు. మండలంలో 1469 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 1455 మంది పరీక్షలు రాశారని తెలిపారు. ఆయనతో పాటు ఎంఇవో సి.హెచ్.శ్రీనివాసరావు, ఎంఐఎస్ కోఆర్డినేటర్ పోతనపల్లి బాలరాజులు ఉన్నారు.

వ్యాధిగ్రస్తునికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-పాతపట్నం : మండల కేంద్రంలో ఉన్న సెంటెన్స్ కాన్వెంట్ స్కూల్లో క్యాన్సర్‌తో బాధపడుతున్న బైదలాపురం గ్రామానికి సమీపాన ఉన్న సవర గూడ గ్రామానికి చెందిన సవర ప్రకాష్ అనే వ్యక్తి పరిస్థితిని తెలుసుకొని గురువారం క్యాన్సర్ చికిత్సకోసం మందులు పౌష్టికాహారం కోసం స్కూల్ విద్యార్థులు మరియు ప్రిన్సిపాల్ కలిసి 20,000రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.

చిన్నారి ఆపరేషన్ కోసం గ్రామస్తుల ఆర్థిక సాయం

విశాలాంధ్ర -కంచిలి: మండలంలోని శ్రీరాంపురం గ్రామానికి చెందిన లండ యోగేంద్ర అనే ఐదేళ్ల బాబు క్యాన్సర్‌తో బాధపడుతున్న సంగతి తెలిసిందే. నిరుపేద కుటుంబం కావడంతో అతడి ఆపరేషన్ కోసం తల్లిదండ్రులు చేయూత అందించే వ్యక్తుల కోసం ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో పలు స్వచ్ఛంద సంస్థలు, యువత తమ వంతు సహకారాన్ని అందజేస్తూనే ఉన్నారు. ఈ మేరకు గురువారం సాలిన పుట్టుగ గ్రామానికి చెందిన లైన్స్ గ్రూప్ సభ్యులు, గ్రామస్తులు కలిసి 25,500 రూపాయల ఆధిక సాయాన్ని బాలుడు తల్లిదండ్రులకు అందజేశారు.

పరిక్షా కేంద్రాల తనిఖీ

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : పదవ తరగతి పరీక్షల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పర్యవేక్షకులు, పోలీస్ బందోబస్తు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని పట్టణ సబ్ ఇన్‌స్పెక్టర్ గోవిందరావు అన్నారు. గురువారం పురుషోత్తపురంలో ఏ.పి మోడల్ స్కూల్ , పట్టణంలో సురంగి రాజా ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కాదాలక్ష్మికాంతం మున్సిపల్ బాలికోన్నత కేంద్రాలను సందర్శించారు. అక్కడి ఏర్పాట్లను పర్యవేక్షించి, పరీక్షల ఇన్విజిలేటర్లు తప్ప ఇతరును లోనికి రానివ్వద్దని సూచించారు.

సరిహద్దు రాళ్లు ఏర్పాటుకు శ్రీకారం

విశాలాంధ్ర-సోంపేట : మండలం పలాసపురంలో మొదటి విడతలో పూర్తయిన జగనన్న భూసర్వే కార్యక్రమం అనంతరం గురువారం సరిహద్దు రాళ్ల ఏర్పాటు జెడ్పీటిసి తడక యశోద, సర్పంచ్ తడక జోగారావు చేతుల మీదుగా రెవెన్యూ సిబ్బంది ప్రారంభించారు. ఈ మేరకు కొబ్బరికాయ కొట్టి సరిహద్దురాళ్ల పాతుటకు శ్రీకారం చుట్టారు. మండల సర్వేయర్‌తో పాటు సచివాలయ సర్వేయర్లు పాల్గొన్నారు.

ప్రజల ముంగిటకు ఫ్యామిలీ డాక్టర్

- ఇదో మహత్తర కార్యక్రమం
- మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్

విశాలాంధ్ర-పోలాకి : పేదలకు సత్వర వైద్యం అందించేందుకు ప్రారంభమైన ఫ్యామిలీ డాక్టర్ ఓ మహత్తర కార్యక్రమమని మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ అన్నారు. ఆయన గురువారం పోలాకి మండలం మబగాంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటికే ఆరోగ్యశ్రీ సేవలు ఉన్నాయని దింతో పాటు అంబులెన్స్ సేవలూ కూడా సంతృప్తి గా కొనసాగుతున్నట్లు అన్నారు. కానీ.. వైద్య, ఆరోగ్య సేవలు రాష్ట్రంలోని నలుమూలలకు అందట్లేదనే కొరత తీర్చడానికే సీఎం జగన్ దీనికి రూపకల్పన చేశారన్నారు. పల్లెలు, ఏజెన్సీల వంటి ప్రాంతాల్లో ఇప్పటికీ సరైన వైద్య సదుపాయాలు లేవు. అందుకే స్పెషలిస్టు డాక్టర్ల సేవలను నేరుగా రాష్ట్రం నలుమూలలకూ విస్తరించే ఉద్దేశ్యంతో తెచ్చినదే ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అని అన్నారు. ఈ పథకాన్ని ఇప్పటికే ట్రయల్ రన్‌లో నిర్వహించి బాగుందని తేలాకే పూర్తి స్థాయిలో ఫ్యామిలీ డాక్టర్స్ విధానం అమలులోకి వచ్చిందన్నారు. ఇవాళ్టి నుంచి స్పెషలిస్ట్ డాక్టర్లు.. రాష్ట్రంలోని నలుమూలలకూ తమ సేవల్ని విస్తరిస్తారన్నారు. నెలకు 2 సార్లు గ్రామాల్లో డాక్టర్లు పర్యటించి.. ప్రజల ఆరోగ్యాన్ని తెలుసుకుంటారన్నారు. అలాగే.. గ్రామాల్లో 104 అంబులెన్సులు నిరంతరం అందుబాటులో ఉంటాయని కృష్ణ దాస్ చెప్పారు. ఈ కార్యక్రమంలో పర్య వీక్షకులు ఎం శేఖర్ బాబు, కే రత్నం, సిహెచ్‌ఓలు హారిక ఈశ్వర్ ఏ ఎన్ ఏం భవాని అప్పారావు రాజేశ్వరి లక్ష్మీకాంతం తదితర ఆరోగ్య సిబ్బంది, సచివాలయం సిబ్బంది మరియు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పదిమందికీ ఆదర్శం కావాలి : ఎస్ఐ రాజేష్

ఆటో యూనియన్ చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర-మెళియాపుట్టి: మనం ఏ రంగంలో ఉన్న ఏ పని చేస్తున్న నలుగురికి సహాయపడుతు, 10 మందికి ఆదర్శం కావాలని మెళియాపుట్టి పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ టి. రాజేష్ అన్నారు. మెళియాపుట్టి మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య ఆనుకొని ఎస్.ఎం రోడ్డులో టెక్కలి ఆటో యూనియన్ అధ్యక్షుడు బస్వ సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో ఆటో యూనియన్ సభ్యులు చలివేంద్రాన్ని గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అతిథిగా వచ్చిన స్థానిక మెళియాపుట్టి ఎస్సై రాజేష్ ఆటో డ్రైవర్ల సమక్షంలో పలువురికి మజ్జిగ పంపిణీ చేసి ప్రారంభించారు. అనంతరం వివిధ అంశాలపై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ అధ్యక్షుడు సంతోష్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి గురువారం మండల కేంద్రంలో సంత నిర్వహించబడుతుందని, వేరు వేరు ప్రాంతాల నుంచి ప్రజానీకం తరలివస్తారని దీంతో ఈ వేసవి సీజన్లో వారి దప్పిక తీర్చేందుకు మా ఆటో యూనియన్ తరపున ఈ చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి గురువారం మజ్జిగ పంపిణీ జరుపనున్నట్లు తెలిపారు. మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో ఎస్సై రాజేష్ తో పాటు ఆటో యూనియన్ సభ్యులు బి. సంతోష్, సుబ్బు శ్రీకాంత్ రెడ్డి, ఆదినారాయణ, తేజేశ్వరరావు, కె. సురేష్, బి. సోమేశ్వరరావు, ప్రాథమికా ఆరోగ్యకేంద్ర సిబ్బంది, ఆటో యూనియన్ సభ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రెండు పూటలు పనులు చేయండి : డ్వామా పీడీ

విశాలాంధ్ర-లావేరు: పని ప్రదేశాలలో కూలీలు రెండు పూటలు పనులు చేయడం ద్వారా రూ. 272 గరిష్ట వేతనాన్ని పొందాలని జిల్లా నీటి యాజమాన్యం సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ జివి చిట్టి రాజు ఉపాధి హామీ పథకం వేతనదారులను కోరారు. గురువారం లావేరు పంచాయతీ పరిధిలో జరుగుతున్న అమృత్ సరోవర్ చెరువు అభివృద్ధి పనులను పిడి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కనీసం 6 గంటల సమయం ఉపాధి పనులు చేసినట్లయితే గరిష్టవేతనం పొందడంతో పాటు మీ గ్రామాల్లో సుస్థిర వనరులు ఏర్పడతాయన్నారు. ఉపాధి పనులను మీ సొంత పనుల్లా భావించి చేపట్టాలన్నారు. కూలీలకు కొలతలపై అవగాహన కలిగించాలని సిబ్బందికి సూచించారు. క్షేత్రస్థాయిలో పనులలో నాణ్యతకు పెద్దపీట వేయాలని అదేవిధంగా పారదర్శకంగా పనులు చేపట్టాలని ఆదేశించారు. విధి నిర్వహణలో సిబ్బంది అలసత్వం వహిస్తే సహించేదిలేదన్నారు. ప్రతి మండలంలోనూ నిర్దేశించిన లక్ష్యాల మేరకు వేతనదారులకు పనులు కల్పించాలని నిర్దేశించారు. ఈకార్యక్రమంలో సూపరింటెండెంట్ ఎం రవి కుమార్, ఏపీఓ సత్యవతి, ఇతర ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

స్పీకర్ శవ రాజకీయాలు చేస్తున్నారు

విశాలాంధ్ర-పొందూరు : అక్రమ గ్రావెల్ క్వారీలో ప్రమాదంలో యువకుడు మృతి చెందితే ప్రక్కనే ఉన్న క్రషర్కు అంటగడుతూ రాష్ట్ర స్పీకర్ తమ్మినేని సీతారాం శవరాజకీయాలు చేస్తున్నారని టీడీపీ మండల నాయకులు విమర్శించారు. మండలకేంద్రంలో వారు విలేఖ రుల సమావేశంలో మాట్లాడారు. వాస్తవానికి ప్రమాదంలో యువకుడు మృతి చెందినది. వాస్తవమని ప్రతీఒక్కరికీ తెలుసని కాని దానిని హత్య అంటూ తప్పుడు ఆరోపణలు చేసు న్నారని అన్నారు. క్రషర్ లైసెన్సుకు అనుమతులు పొందడం అక్రమంగా లా పట్టా పొంది ' నంత సులభం కాదంటూ వారు ఎద్దేవా చేసారు. ఈ సమావేశంలో మండలపార్టీ ఆద్యక్షులు సీహెచ్ రామ్మోహన్, తెలుగుయువత జిల్లా ప్రధానకార్యదర్శి శంకర బాస్కర్, మాజీ ఏఎంసీ చైర్మన్ అన్నెపు రాము, మండల పార్టీ ప్రధానకార్యదర్శి చందాన మురళి. మాజీ ఎంపీటీసీ కె. శ్రీనివాసరావు, బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం పక్కాగా నిర్వహించాలి

విశాలాంధ్ర-కవిటి : నేటి నుండి ప్రారంభమయ్యే జగనన్నే మా భవిష్యత్తు...మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలని వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్,ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్ అన్నారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రమైన కవిటిలో జగనన్నే మా భవిష్యత్తు,మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం కు సంబంధించిన గోడ పత్రికను మండల వైసీపీ నాయకులతో కలిసి ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి నుండి 23వ తేదీ వరకు జరిగే ఈ కార్యక్రమానికి కవిటి మండల పరిధిలో పంచాయితీ సర్పంచ్,ఎంపీటీసీ,వైసీపీ నాయకులు,గృహసారథులు,అన్ని సచివాలయ మహిళా కోఆర్డినేటర్లు,యువజన కోఆర్డినేటర్లు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు,సచివాలయం కన్వీనర్లు అందరితో కలిసి ఇంటింటికి వెళ్లి గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి,ప్రస్తుతం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు పూడి నేతాజీ,కర్రీ గోవయ్య,స్థానిక సర్పంచ్ పూడి లక్ష్మణరావు,జె ఎస్ సి మండల కన్వీనర్ జల్లు యుగంధర్,మండల కో ఆప్షన్ సభ్యులు పాండవ చంద్రశేఖర్,ఏ ఎంసీ వైస్ ప్రెసిడెంట్ వై నీలయ్య,లీగల్ సెల్ ప్రెసిడెంట్ పులకల శ్రీరాములు,వ్యవసాయ సలహా మండలి ప్రెసిడెంట్ దువ్వు కృష్ణ రెడ్డి,పిఎసిఎస్ డైరెక్టర్ ఎన్ని అశోక్,పూడి సీ,దుద్ధి ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక భవనం మంజూరు చేయాలని వినతి

విశాలాంధ్ర-కవిటి : మండలంలోని నయీ బ్రాహ్మణులు కోసం సామాజిక భవనం మంజూరు చేయాలని స్థానిక ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్ కు గురువారం నాయీ బ్రాహ్మణులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు గురువారం కవిటి మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్‌కు మండల వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి నాయీ బ్రాహ్మణులు సామాజిక భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పూడి లక్ష్మణరావు,వైస్ ఎంపీపీలు పూడి నేతాజీ,కర్రీ గోవయ్య, మండల కో ఆప్షన్ సభ్యులు పాండవ చంద్రశేఖర్,ఏఎంసీ వైస్ చైర్మన్ ఎలమంచి నీలయ్య,లీగల్ సెల్ ప్రెసిడెంట్ పులకల శ్రీరాములు,వ్యవసాయ సలహా మండలి ప్రెసిడెంట్ దువ్వు కృష్ణ రెడ్డి,పిఎసిఎస్ డైరెక్టర్ ఎన్ని అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామికవాడ ఏర్పాటుతో పలాస అభివృద్ధి : పిసిఎంఎ అధ్యక్షులు సురేష్‌బాబు

విశాలాంధ్ర-పలాస : పలాస మండలం రామక్రిష్ణాపురం వద్ద రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు కృషితో 60 ఎకరాలల్లో ఏర్పాటు కానున్న పారిశ్రామిక వాడ వలన పలాస కాశీబుగ్గ ఎంతో అభివృద్ధి చెందుతుందని యువకులు పారిశ్రామిక రంగం వైపు వచ్చే అవకాశాలు ఉన్నాయని పిసిఎంఎ అధ్యక్షులు మల్లా సురేష్‌బాబు, పారిశ్రామిక వాడ జీడీ పరిశ్రమల సంఘం మల్లా రామేశ్వరంలు అన్నారు. గురువారం ప్రగతి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జీడి పరిశ్రమ అభివృద్ధిపై గత ప్రభుత్వం ఎటువంటి సహాయ సహకారాలు అందించలేదని, తిత్లీ తుఫాన్ సమయంలో కూడా ప్రభుత్వం దృష్టిసారించక పోవడం జీడి ఉత్పత్తుదారులు తీవ్రంగా నష్టపోయారని గుర్తు చేశారు. కొత్తగా ఏర్పాడుతున్న పారిశ్రామిక వాడ వలన రైతులకు జీడి మద్దతు ధర, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు , కార్మికులకు ఉపాధి అవకాశాలు దొరికే పరిస్థితులు వస్తుందని అన్నారు. ఆ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పడితే ప్రత్యక్షంగా పరోక్షంగా సుమారు 15వేల మంది కార్మికులకు ఉపాధి దొరకుతుందని అన్నారు. 1971 ఏర్పడిన జీడి కార్మిక సంఘం ఇప్పటి వరకు యాధావిధిగా కొనసాగుతున్నా ప్రతి ఏడాది కార్మికులు, యాజమాన్యాల మధ్య చర్చలు జరుగుతుండడంతో పరిశ్రమలు మూత పడే పరిస్థితులు ఉండేవని, అయితే రాష్ట్రమంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు చొరవ వలన అలాంటి పరిస్థితి పునరావృతం కాలేదన్నారు. జీడి వ్యాపార రంగంలో మంత్రి డాక్టర్ సీదిరికి ఎటువంటి అనుభవం లేకపోయినా అనేకసార్లు జీడి ఉత్పత్తుదారులతో సమావేశమై తమ కష్టనష్టాలను తెలుసుకోవడం తమ అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. కరోనా సమయంలో కేరళ రాష్ట్రంలో జీడి పరిశ్రమలు మూత పడ్డాయని, ఆ రాష్ట్ర ప్రభుత్వం 400 కోట్ల రూపాయలు కేటాయించిందని, అయితే పలాస కాశీబుగ్గ ప్రాంతాల్లో అలాంటి పరిస్థితులు రాలేదని అన్నారు. మంత్రి డా.సీదిరి ముందు చూపుతో అధికారులను అప్రమత్తం చేసి జీడి ఉత్పత్తిని యాధావిధి కొనసాగే విధంగా చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు. పారిశ్రామిక వాడ ఏర్పాటుకు కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి, మంత్రి డాక్టర్ సీదిరి అప్పల రాజులకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో ఎఎంసి చైర్మన్ పి.వి.సతీష్, పట్టణ వైసీపీ అధ్యక్షులు సనపల సింహాచలం, పిసిఎంఎ కార్యదర్శి శివక్రిష్ణ, కోశాధికారి పట్నాన రవికాంత్, కార్యదర్శి తూముల శ్రీనివాస్, శాసనపురి శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

జగన్‌ను నమ్మే స్థితిలో ప్రజలు లేరు

- భవిష్యత్ భరోసా చంద్రబాబే
- టీడీపీ నగర అధ్యక్షులు మాదారపు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : వైఎస్ జగన్ కోరుకున్నట్లు వైసీపీకి ఒక్క అవకాశం మాత్రమే ఆంధ్రులు అందించారని ఇక ఆయన్ను వైసీపీ ని నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని, అందుకే వైసీపీ కి ఓటమి భయం పట్టుకుందని శ్రీకాకుళం నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాదారపు వెంకటేష్ అన్నారు. ఆయన తన స్వగృహంలో గురువారం మీడియాతో మాట్లాడుతూ మళ్ళీ మాయ మాటలు మోసపు పనులు చెప్పడానికి వైసీపీ నాయకులు రోడ్డెకుతున్నారని వీరి పాలన ఎలా ఉందంటే “ఒక చేత్తో ఒక రూపాయి ప్రభుత్వ సొమ్ము పంచి ఇంకో చేత్తో వంద రూపాయలు ప్రజల సొమ్ము లాక్కుంటూ ప్రజలను నానా తిప్పలకు గురి చేస్తున్నారన్నారు. రాష్ట్రం లో వైసీపీ పాలన అధ్వన్నంగా దారుణంగా ఉందని ప్రజలు పూర్తి స్థాయిలో ఈ ప్రభుత్వపాలన పై పూర్తి అసహనం, అసంతృప్తి, ఆగ్రహం తొనే ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమాల మధ్యలో మహిళలు వెళ్లిపోతున్నారంటే, దీనికి సంకేతం రాబోయే ఎన్నికలలో వైసీపీ నేతలకు ఘోర పరాభవం తప్పదన్నారు. ఈ నాలుగేళ్ల పాలనలో విపరీతంగా నిత్యావసర వస్తువులు, కరెంటు, బస్సు చార్జీలు పెంచి సామాన్యుల నడ్డి విరిచారన్నారు. మద్యపాన నిషేధ హామీ అమలు చేయకుండా దాని పైన అప్పు తెచ్చుకొని భారీగా, మద్యం భారీ రేట్లుతో విక్రయాలు జరుపుతూ వాటి వినియోగ దారులను అనారోగ్యపాలు చేస్తూ మహిళా సోదరీ మణులకంట కన్నీరుకార్పిస్తున్నారన్నారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ లకు ఆర్థిక భరోసా లేకుండా రుణాలు మంజూరు చేసే కార్పొరేషన్ లు ఎత్తి వేసి ఆ వర్గాలకు కష్టాలు పాలు చేసి, ప్రశ్నిస్తే ఆయా వర్గాలపై దాడులు చేస్తున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ నారా చంద్రబాబునాయుడు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి గా ఉన్నపుడు ఈ విధమైన “బాదుడే బాధుడు లేదన్నారు. ఇప్పటికైనా నిర్ణయాలు మార్చుకోపోతే రాబోయే అసెంబ్లీ ఎన్నికల లో ప్రజలు ఘోరంగా వైసీపీ ను ఓడిస్తారని, అప్పుడు ప్రతి పక్ష స్థానం కూడా ఉండదని హితబోధ చేశారు.

బీజేపీ పార్టీకి కార్యకర్తలే పునాదులు

బీజేపీ కోర్ కమిటీ సభ్యులు డా.కణితి

విశాలాంధ్ర-పలాస: భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి కార్యకర్తలే పునాదలని, కార్యకర్తలు ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండి బిజెపి అభివృద్ధి కోసం కృషి చేయాలని మాజీ ఎం.పి, బిజెపి కోర్ కమిటీ సభ్యులు డాక్టర్ కణితి విశ్వనాథం అన్నారు. గురువారం బిజెపి సంస్థాపక దినోత్సవం సందర్భంగా పలాస ఆర్టీసి కాంప్లెక్స్ వద్ద పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ఆవిర్భవించి 44 సంవత్సరాలైందని అన్నారు. బిజెపి బలోపేతం కోసం బూత్ స్వశక్తి కరణ్ అభియాన్ పేరుతో ప్రతి బూత్ లెవెల్ కార్యకర్తలు కమిటీలుగా ఏర్పడి ప్రతి ఇంటికి వెళ్లి కేంద్రంలో ప్రధాన మంత్రి మోడి ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు గురించి వివరించా లన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు ప్రతి ఇంటింటికి అందుతున్నాయా లేదా అని తెలుసుకోవాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపైన ఉందన్నారు. ప్రతి 5 బూత్‌లకు ఒక శక్తి కేంద్ర ఇన్‌చార్జీలుగా వేసి వారి ద్వారా పార్టీ కోసం పూర్తిగా పని చేసే విస్తారక్‌లను నియమించి పై కార్యక్రమాలుపై దృష్టి పెట్టాలని అన్నారు. బిజెపి ఆవిర్భవ దినోత్సవం ఘనంగా నిర్వహించి మిఠాయిలను పంచి పెట్టారు.

కార్యక్రమంలో అమ్మ ఆశ్రమం వ్యవస్థాపకులు శ్రీరామనందస్వామి, మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు, జిల్లా బూత్ స్వశక్తి కరణ్ అభియాన్ పాలవలస వైకుంఠరావు, జిల్లా ఉపాధ్యక్షులు కొర్రాయి బాలక్రిష్ణ, బిజెపి మండల అధ్యక్షులు సనపల సంఘంనాయుడు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆత్రేయ ప్రసాదరావు, గుంటి ధనరాజ్, తమ్మినాన విఘ్నేష్, శిష్టు మురళీ, దువ్వాడ రామారావు, అన్నెపు వైకుంఠరావు, ఎస్.మోహనరావు, శ్యాంరెడ్డి, రోణంకి ముఖలింగం, కోత గంగాధర్, కె.పి.రామన్న, కర్రి ప్రసాదరావులు పాల్గొన్నారు.

సులబ్ కాంప్లెక్స్ పనులు వైస్ ఎంపీపీ ప్రదీప్ పరిశీలన

విశాలాంధ్ర-పాతపట్నం: గ్రామ పంచాయతీలో అనకాపల్లి లక్ష్మీ నరసింహ సేవా సంస్థ వారి ఆర్థిక సహాయంతో పాతపట్నం శాసన సభ్యురాలు రెడ్డి శాంతి ఆదేశాల మేరకు పాతపట్నం వైస్ ఎంపీపీ సవిరిగాన ప్రదీప్ ఆధ్వర్యంలో నిర్మాణం చేపడుతున్న పాతపట్నం సులబ్ కాంప్లెక్స్ పనులు మమ్ముర౦గా సాగుతున్నాయి. శుక్రవారం సులబ్ కాంప్లెక్స్ నిర్మాణము పనుల స్లాబు వేస్తున్న సందర్భంగా వైస్ ఎంపీపీ సవిరిగాన ప్రదీప్, సర్పంచ్ ప్రతినిధి సిర్ల జోగారావు, ఈవో కూర్మారావు, వార్డ్ మెంబర్లు ,టంకాల సుధాకర్, మజ్జి వరదరాజు, వైసీపీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గోకవలస రాము, సిర్ల ప్రభాకర్ రావు, తో పాటు లక్ష్మీనరసింహ ట్రస్ట్ సభ్యులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

గోవిందపురంలో ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ ప్రోగ్రాం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం గోవిందపురం గ్రామంలో ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ కార్యక్రమం సర్పంచ్ రెయ్యి రామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. దండులుగోపాల పురం పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ అజయ్ కుమార్ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్ర మంలో సంతబొమ్మాళి ఎంపీపీ మేరుగు రాజేశ్వరి అప్పారావు, జడ్పీటీసీ పాల వసంత రెడ్డి, వైస్ ఎంపీపీ ప్రతినిదులు పొందల రామకృష్ణ, నక్క భీమారావు, ఈఓ ప్రసాదరావు, స్కూల్ చైర్మన్ ఈశ్వర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఎస్ ఢిల్లేశ్వరరావు, కామేశ్వరి, శాంతి కుమారి, మాధవి, కళ్యాణి, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, ఆశ కార్యకర్తలు మానస, జయలక్ష్మి, లక్ష్మి పాల్గొన్నారు.

'మా నమ్మకం నువ్వే జగన్' అనేది ప్రజల నినాదం

మండల వైసీపీ అధ్యక్షులు తమ్మినేని

విశాలాంధ్ర-ఆమదాలవలస: సీఎం జగన్ నేతృత్వంలోని వైఎస్ఆర్‌సీపీ 'జగనన్నే మా భవిష్యత్తు' అనే పేరుతో అత్యంత ప్రతిష్ఠాత్మక ప్రచార కార్యక్రమాన్ని కి శ్రీకారం చుట్టామని మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు తమ్మినేని శ్రీరామ్మూర్తి అన్నారు. స్థానిక మండల కార్యాలయంలో 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యాచరణ వివరిస్తూ ప్రతిని విడుదల చేశారు. గత ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధి నేడు జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిని గ్రామాల్లో వివరించి గృహస్థుల మద్దతు కోరుతామన్నారు. కార్యకర్తల్లో కొత్తగా నియమించబడిన గృహ సారథి మరియు వార్డు సచివాలయం కన్వీనర్లు ఉంటారు. ఈ సైనికులందరూ గత 3-4 నెలలుగా పార్టీ కేంద్ర కార్యాలయం సూచనల మేరకు శిక్షణ పొందిన ప్రాంతీయ సమన్వయకర్తలతో మండలం లోని సచివాలయాల వారీగా అక్కడ వారికి సమర్థవంతంగా ప్రజలకు వివరించి వారి అనుమతితో ప్రతి గృహానికి జగనన్న మినీ వే మా భవిష్యత్తు స్టిక్కర్ను ఉంచుతామని జడ్పిటిసి బెండి గోవిందరావు అన్నారు.

ఈ కార్యక్రమంలో నాలుగు ముఖ్యమైన అంశాలు ఉన్నాయని గోవింద రావు వివరించారు. గత %ఱాూ% ప్రభుత్వానికి.. ప్రస్తుత %ూ=ఱూ% పాలనను పోల్చి చెప్పే పాంప్లెట్ అందిస్తామన్నారు.ప్రజా మద్దతు పుస్తకంలోని ప్రశ్నలు అడిగి ప్రజల అభిప్రాయాలను తెలుసుకుని నమోదు చేస్తామని వివరించారు. మద్దతు తెలిపిన వారికీ డోర్ మరియు మొబైల్ స్టిక్కర్ల అతికించబడునని మండల సచివాలయాల కన్వీనర్ బొడ్డేపల్లి నిరంజన్ బాబు అన్నారు. 82960 82960 నంబర్ కి మిస్డ్ కాల్ ఇవ్వాలని గృహస్థుల అభిమానంతో కోరుతామన్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందజేస్తోంది. కుల, మత, రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా లబ్ధిదారులకు సంక్షేమ పథకాల నిధులను నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకి జమ చేస్తోంది. తద్వారా సంక్షేమ పథకాల అమలులో మధ్యవర్తులు, అవినీతికి తావు లేకుండా చేసిందని పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మనకు భవిష్యత్తు అని ప్రజలు కోరుకుంటున్నారని వారు వివరించారు. ఈ అన్ని అంశాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి మద్దతు కోరుతామని వివరించారు. ఆయనతోపాటు మాజీ సర్పంచ్ కూర్మారావ్ ఉన్నారు.

అంగన్‌వాడీలకూ 62 ఏళ్లకే ఉద్యోగ విరమణ పెంచాలి

విశాలాంధ్ర-కొత్తూరు : ప్రభుత్వ ఉద్యోగుల ఉద్యోగ విరమణ వయస్సు 62 ఏళ్ళు, అదే మహిళ, బాలిక సంక్షేమ శాఖ పరిధిలో పనిచేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు(హెల్పర్లు) ఉద్యోగ విరమణ వయస్సు 60 ఏళ్ళు. ఇదేమి న్యాయమని పలువురు అంగన్‌వాడి టీచర్లు, హెల్పర్లు ఆవేదన చెందుతున్నారు. వైస్సార్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేక అప్పటివరకు ఉన్న ఉద్యోగుల ఉద్యోగ విరమణ వయోపరిమితిని ప్రభుత్వం 60 నుండి 62 ఏళ్లకు పెంచింది. వీరితోపాటు ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగుల ఉద్యోగ విరమణ వయోపరిమితిని కూడా పెంచారు. కాని స్త్రీ శిశు సంక్షేమ శాఖ పరిధిలోకొచ్చే అంగన్‌వాడి టీచర్లు, హెల్పర్లు ఉద్యోగ విరమణ వయోపరిమితిని 60 నుండి 62 ఏళ్లకు పెంచకపోవడం అన్యాయమని పలువురు వాపోతున్నారు. అంగన్‌వాడీ ఉద్యోగులకు కూడా 62 ఏళ్లకు పెంచాలని కోరుతున్నారు.

మా వీధికి కాలువలు నిర్మించరూ...

శివ శంకర్ కాలనీవాసుల రోదన

విశాలాంధ్ర-పాతపట్నం: పాతపట్నం చెప్పుకోవడానికి పేరుకే తప్ప కనీస మౌలిక సదుపాయాలు కూడా లేని పరిస్థితి పాతపట్నం మండలంలో దాపురించింది. అసలు పాతపట్నం ఏ వీధులు చూసినా అధికారులు నిర్లక్ష్యంతో వీధులన్నీ అస్తవ్యస్తంగా ఉన్నాయి. పాతపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ మొదలుకొని అమ్మవారి గుడికెళ్ళినంత వరకు కూడా దాదాపు ఇదే పరిస్థితి నెలకొంది పాతపట్నంలో ఏ వీధిలో చూసిన ఏమున్నది గర్వకారణం అన్ని వీధులు వర్షం వస్తే జలమయం శివశంకర్ కోలనీ వెంకటేశ్వర నగర్ నివాసస్తులు గత కొన్ని సంవత్సరములుగా కుటుంబములతో గృహములు నిర్మించుకొని జీవించుచున్నారు శివశంకర్ కాలనీలో నివాసం ఉంటున్న వారి వాడుక నీరు, వర్షపు నీరు, శివశంకర్ కాలనీకి సమీపాన కొండ ఉండటంవలన వానలు పడినప్పుడు కొండపైనుండు వచ్చు నీరు పోవుటకు కాలువాలు లేక రహదారి మార్గం గుండా ప్రవహించి రోడ్డు కొట్టివేయుచున్నది. దీనివలన నానా ఇబ్బందులకు గురి అవుతున్నారు. సదరు వర్షపునీరు మరియు వాడుక నీరు బయటకు వచ్చి నిలువ వుండుటవలన దోమలు అధికముగా వచ్చి చుట్టు పక్కల కాలనీవాసులు అనారోగ్యములకు గురి అగుచున్నారు. ఈ విషయము సంబంధిత అధికారులకు తెలియజేసినను ఫలితం లేకుండా పోతుందని కనీసం చలనం కూడా లేకుండా ఉందని దీనిపై సంబంధిత అధికారులు తగు చర్య తీసుకొని మా రహదారికి ఇరువైపుల కాలువాలు నిర్మించి మరియు పాడైన రోడ్డును మరమ్మత్తు చేయమని కానివాసులు పంచాయతీ సర్పంచ్ కు మరియు ఈవో కూర్మారావుకు వినతి పత్రాన్ని సమర్పించారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు రేణుక, టంకాల సుధాకర్, గోరుశెట్టి దుర్గారావు వట్టి నీలిమ తదితరులు పాల్గొన్నారు.

'జగనన్నే మా నమ్మకం' సమావేశాలకు అసమ్మతి సెగ

ముఖ్య నేతలు గైర్హాజరు

విశాలాంధ్ర-కొత్తూరు : జగనన్న మా నమ్మకం మా భవిష్యత్ అన్న వైవీపీ కొత్త కార్యక్రమానికి సన్నద్ధం సమావేసాలు ను గురువారం ఎమ్మెల్యే రెడ్డి శాంతి కొత్తూరు మండలంలో నిర్వహించారు. మాతల, నివగాం, కొత్తూరు కేంద్రాల్లో జరిగిన సన్నద్ధ సమావేశాలకు ఆ పార్టీకి చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు కొందరు ముఖ్య నేతలు కారణమేదైనా ఈ సమావేశంలో కనిపంచలేదు. కాగా ఈ సమావేశాలలో జెడ్పిటిసి ప్రభావతి, గృహ సారథుల మండల కన్వీనర్ కామక త్రినాథ్‌రావు, పిఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, ఆ పార్టీ స్థానిక నాయకులు గండివలస ఆనంద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా సంబరాల నిర్వాహణ

విశాలాంధ్ర-ఇచ్చాపురం : ఇచ్ఛాపురం ఇలవేల్పు శ్రీ స్వేచ్ఛావతి అమ్మవారి సంబరాలకు ఒక పక్క చురుకుగా ఏర్పాట్లు జరుగుతుండగా, ముహూర్తం సమీపిస్తుండటంతో పట్టణంలో వివిధ శాఖల అధికారులు కూడా శ్రద్ధ వహించి తమ బాధ్యతల నిర్వాహణకు సిద్ధం అవుతున్నారు. అయితే ఉత్సవ కమిటీ వాలంటీర్లను అందుబాటులో ఉంచుకుంటే పోలీస్, రెవిన్యూ, మున్సిపాలిటీ, విద్యుత్ శాఖల సిబ్బందికి తోడుగా ఉంటారని తద్వారా ఎక్కడ సమస్యలు వచ్చిన సులువుగా పరిష్కరించుకోవచ్చని తహశీల్దార్ ఎస్.గురుప్రసాద్, కమీషనర్ ఎన్.రమేష్, సబ్ ఇన్‌స్పెక్టర్ కె.గోవిందరావులు అభిప్రాయపడ్డారు. సంబరాల నిర్వాహణకు అధికారికంగా తామంతా సహకరిస్తామని, ఆకతాయిల చేష్టలను ఆయా ప్రాంతాల్లో ఉండే ఉత్సవ నిర్వాహణ కమిటీలు ఎట్టి పరిస్థితుల్లో సమర్ధించ రాదన్నారు. గురువారం మున్సిపల్ ఛైయిర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి సమన్వయంతో కౌన్సిల్ హాల్‌లో ఉత్సవ కమిటీ సభ్యులతో అధికారుల సమావేశం నిర్వహించుకున్నారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్, ఎస్పీలను కలిసి ఇక్కడి పరిస్థితులు నివేదించి సహకారాన్ని కోరగా సానుకూలంగా స్పందిచారని, గ్రామ దేవత ఉత్సవాలను ప్రశాంతంగా జరిగేలా అధికార గణం తోడ్పాటు అందివ్వాలని ఛైయిర్‌పర్సన్ అభ్యర్థించారు.

సబ్ పోస్టాఫీసును కొనసాగించాలి

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : గత 40 సంవత్సరాలుగా పట్టణ ప్రజలు ఎక్కువగా సబ్ పోస్టాఫీసుపైనే ఆధారపడుతుంటారని, అందరికీ అందుబాటులో ఉండే తపాల సేవా కార్యాలయాన్ని అకస్మాతుగా విలీనం పేరుతో తొలగించడం సరికాదని ఎలియన్స్ క్లబ్ అభిప్రాయపడింది. పంజావీధిలో ఉండే ఉప తపాల కార్యాలయానికే పట్టణంతోపాటు ఇతర ప్రాంతాల వారు ఎక్కువగా వస్తుంటారని, దాని విలీనంతో దానంపేట, కార్జీవీధి, ఆకుల వీధి, గోర్జీవీధి, మెయిన్‌రోడ్డు, లాలాపేట, స్టేషన్ రోడ్డు తదితర ప్రాంతాల ప్రజలకు ఇబ్బందికరమని పేర్కొంటు ఇప్పుడు ఉండే చోటనే సబ్ పోస్టాఫీస్ సేవలను కొనసాగించాలని జిల్లా పోస్టల్ సూపరిండెంట్‌ను ఎలియన్స్ క్లబ్ కోరింది. ఎలియన్స్ క్లబ్ సెక్రెటరీ తిప్పన లక్ష్మణరావు, పీఆర్వో దక్కత గోపీనాథ్, బుజ్జి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

గ్రామాల్లో వైసీపీకి గృహ సారధులు కీలకం

ఎమ్మెల్యే బాబూరావు



విశాలాంధ్ర-యస్.రాయవరం : గ్రామాల్లో వైసీపీ కి గృహ సారధులు ఎంతో కీలకం అని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. గురువారం మండల లో గోకులపాడు గ్రామంలో తులసి కల్యాణం మండపంలో జగనన్నే మా భవిష్యత్తు అనే కార్యక్రమం పై సచివాలయం కన్వీనర్ల, గృహ సారధులకు కు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ఆదేశాల మేరకు సచివాలయం కన్వీనర్ల గృహ సారధులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ కార్యకమాలను తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సచివాలయం కన్వీనర్ల కు వైసీపీ ప్రచార కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట నియోజకవర్గం వైసీపీ పరిశీలకులు చింతలపూడి వెంకట్రామయ్య, మాజీ ఎమ్మెల్సీ డి. వి. సూర్యనారాయణరాజు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూటూరి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ లంక సూరిబాబు, వైసీపీ నాయకులు ధనిశెట్టి బాబూరావు, పైల రమేష్, పోలిశెట్టి పెద ఈశ్వరరావు, అద్దేపల్లి నూకినాయుడు, మాతా గురునాథరావు తదితరులు పాల్గొన్నారు.